నేడు శంకుస్థాపన

మియాపూర్‌: మియాపూర్‌ డివిజన్‌ పరిధిలో ఆదివారం ఉదయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మయూరినగర్‌ కాలనీలో సీసీ రోడ్డు పనులకు రూ.కోటి 11లక్షల వ్యయంతో శంకుస్థాపన, మల్టీజనరేషన్‌ పార్క్‌ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు.

బొల్లారం రోడ్డుపై వరదనీరు



మియాపూర్‌ : మియాపూర్‌ బొల్లారం రోడ్డుపై నిలిచిపోయిన వరదనీటి తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డుపై భారీగా వరదనీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్‌ సమస్య తలెత్తుతోంది. దీంతో జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్‌ అధికారులు చర్యలు తీసుకున్నారు.

హోప్‌ ఫౌండేషన్‌ చేయూత

చందానగర్‌: విద్యార్థికి హోప్‌ ఫౌండేషన్‌ చేయూతనందించింది. శనివారం చందానగర్‌లోని హోప్‌ ఫౌండేషన్‌ కార్యాలయంలో 7వ తరగతి చదువుతున్న కార్తీక్‌కు రూ.20వేల ఆర్థికసాయంను అధ్యక్షులు కొండ విజయ్‌కుమార్‌ అందించారు. కార్యక్రమంలో భాస్కర్‌, అధికారులు అశోక్‌, అన్నె సందీప్‌, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు టౌన్‌: దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు డివిజన్‌ పరిధిలోని జె.పి. కాలనీలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు బీఆర్‌ఎస్‌ నియోజకవర్గ కోఆర్డినేటర్‌ ఆదర్శ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు శ్రీకాంత్‌గౌడ్‌, బాల్‌రెడ్డి బీఆర్‌ఎస్‌ డివిజన్‌ అధ్యక్షుడు నాగరాజు యాదవ్‌ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముత్తంగి మాజీ ఎంపీటీసీ కుమార్‌గౌడ్‌, బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర రెసిడెన్సీ వెల్ఫేర్‌ సొసైటీ అధ్యక్షుడుగా కృష్ణారెడ్డి



శేరిలింగంపల్లి: సుదర్శన్‌నగర్‌ సంఘమిత్ర రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ సొసైటీ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్‌ శ్రీనివాస్‌, కోశాధికారిగా యోగీశ్వర్‌, సలహాదారుగా డాక్టర్‌ ఉపేంద్ర, కల్చరల్‌ సెక్రెటరీగా అరుణ్‌కుమార్‌, న్యాయ సలహాదారుగా వాణిమానస ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వెంకటేశం, రాజేంద్రచారి, శ్రీధర్‌, యోగానంద్‌, సుబ్రహ్మణ్యం, జగదీష్‌, విష్ణు, నిర్మల్‌కుమార్‌, నర్సింహారావు, సునీల్‌కుమార్‌, దేవేందర్‌, వీరేంద్ర ఎన్నికయ్యారు. సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమిష్టి నిర్ణయంతో అభివృద్ధి చేసుకుంటామన్నారు.

సర్కారు బడిలో ఎల్‌కేజీ, యూకేజీ

- ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లిష్‌ మీడియంలో బోధన
- సురభికాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం



తరగతి గదులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ నాగేందర్‌యాదవ్‌



సురభికాలనీలో ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్‌ నాగేందర్‌యాదవ్‌, ఎంఈఓ వెంకటయ్య

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్‌ సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ సెక్షన్లను ప్రారంభించారు. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లిష్‌ మీడియంలో బోధన చేస్తారు. కార్పొరేటర్‌ రాగం నాగేందర్‌యాదవ్‌, మండల విద్యాధికారి వెంకటయ్య ఆయా సెక్షన్లను ప్రారంభించారు. ఎల్‌కేజీ, యూకేజీ సెక్షన్ల ఏర్పాటుతో చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో చేరవచ్చు. ఇక ప్రతినెలా నాలుగో శనివారం బాలల సభ (నో బ్యాగ్‌ డే) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

ప్రత్యేకతలు ఇవే..

- సుశిక్షితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన, డిజిటల్‌ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.
- పాఠ్యపుస్తకాలతోపాటు వర్క్‌పుస్తకాలను ఉపయోగించి ఎఫ్‌ఎల్‌ఎస్‌లో బోధన చేస్తారు.
- విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బృందాల వారీగా తరగతుల విభజన ఉంటుంది.
- రోజూ స్కూల్‌లో విద్యార్థులతో యోగా, ధ్యానం చేయిస్తారు.
- మధ్యాహ్న భోజనం, ఏడాదికి 2 జతల ఏకరూప దుస్తులు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలను అందిస్తారు.
- శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచే విధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. వీటిని హెచ్‌ఎం పాండురంగారెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్‌ శ్రీకళ, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్‌ బస్వరాజ్‌ పర్యవేక్షిస్తున్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

సురభి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ సెక్షన్లు ప్రారంభించాం. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లిష్‌ మీడియం బోధన ఉంటుంది. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.నాలుగో శనివారం నో బ్యాగ్‌ డే ఏర్పాటు చేస్తున్నాం.

– హెచ్‌ఎం పాండురంగారెడ్డి , ప్రైమరీ స్కూల్‌, సురభికాలనీ





మాదాపూర్‌: కళాకారులు కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని శిల్పారామంలో శనివారం అభినయవాణి నృత్యనికేతన్‌ గురువు బాలత్రిపుర సుందరి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు. గొల్లపల్లెలో, నారాయణతే, పరమపురుషుడు, వెంకటరమణనే, ముద్దుగారే యశోద, తరంగం, నెమలి నృత్యం, శ్రీగౌరి తదితర అంశాలను కళాకారులు శ్రీసౌమ్య, వెంకట్‌ దీక్షితులు, శ్రీయ కోమల్‌, అనురిత, ఐశ్వర్య, నేత్ర, సాయినిత్య, హారిక, యజ్ఞ, ఉదయ్‌, సప్తగిరి, అలేఖ్య, చైత్రహాసిని, సాయిచరణ్‌ తదితరులు ప్రదర్శించారు.

అన్నమయ్యపురంలో నృత్యార్చన

అన్నమయ్యపురంలో నిర్వహించే అన్నమయ్య స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్‌వీఎస్‌ కళానికేతన్‌ గురువు డాక్టర్‌ హేమ వనసర్ల శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను ఆకట్టుకున్నారు. వినాయకకౌతం, గోదా కల్యాణం, భద్రశైల రామమందిర, పలుకే బంగారుమాయేనా, అష్టలక్ష్మి, పుష్పాంజలి, తారంగం, జనుత శబ్దం, రామచంద్రాయ, ముద్దుగారే యశోద, బాలకనకమయ కీర్తనలకు కళాకారులు అనూష, కీర్తన, సాధిక, సునంద, వైష్ణవి, యజ్ఞప్రియ, అపరనిది, హర్షిణి, శ్రీలక్ష్మిసాయి, వర్షిత, శ్రీజస్విత, ధన్విత, తేజాక్షిత, ఆరాధ్యరెడ్డి, మోక్షిత, భార్గవి ప్రదర్శించారు. అనంతరం కళాకారులను సంస్థ మేనేజింగ్‌ ట్రస్టీ డాక్టర్‌ నందకుమార్‌, సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్‌ శోభారాజు కళాకారులను ఘనంగా సత్కరించారు.

నవోదయ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



ఎమ్మెల్యేతో నవోదయ కాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: నవోదయ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్‌ గాంధీ అన్నారు. కాలనీవాసులు వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీని కలిసి అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో నవోదయ కాలనీలో పర్యటిస్తానన్నారు. అవసరమున్న చోట యూజీడీ పైపులైన్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నవోదయ కాలనీ వాసులు రాజిరెడ్డి, శర్మ, సిద్ధార్థ, గణేష్‌, మదన్‌, లక్ష్మణ్‌, భార్గవ్‌, శివశంకర్‌, వాసుదేవరావు, శ్రీనివాస్‌, సురేష్‌, రాజేంద్ర, కాలనీ వాసులు పాల్గొన్నారు.

చదువుతో బాటు నైపుణ్యం ఉంటేనే రాణింపు

విశ్రాంత ఐఏఎస్‌ అధికారి సుబ్రహ్మణ్యం



సమావేశంలో పాల్గొన్న సుబ్రహ్మణ్యం, నిథమ్‌ డైరెక్టర్‌ వెంకటరమణ, ఫ్యాకల్టీ

రాయదుర్గం: పర్యాటక, ఆతిథ్యరంగాలలోని విద్యార్థులు చదువుతోపాటు ప్రపంచస్థాయి నైపుణ్యం ఉంటేనే రాణించడానికి అవకాశం ఉంటుందని విశ్రాంత ఐఏఎస్‌ అధికారి ఆర్‌ సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలిలోని నిథమ్‌ క్యాంపస్‌లో నిథమ్‌ కరికులం అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరికులం రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పర్యాటక, ఆతిథ్యరంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని ప్రతిభ ఉన్నవారికి అవకాశాలు వస్తాయన్నారు. నిథమ్‌ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ వి వెంకటరమణ మాట్లాడుతూ 'నిథమ్‌'కు పూర్వ వైభవం తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సీఏసీ చైర్మన్‌ ప్రొఫెసర్‌ రణధీర్‌సింగ్‌రాథోడ్‌ మాట్లాడుతూ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ ఎంకె గణేష్‌, ప్రొఫెసర్లు సింధు, సంజయ్‌ఠాకూర్‌, అర్నాబ్‌గుప్తా, విజయలక్ష్మి, రవి,డాక్టర్‌ నీరజ్‌గోహిల్‌, ఇతర ఫ్యాకల్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించాలి

మోతీనగర్‌: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి నిమజ్జనం చేయాలని జై గణేష్‌ భక్తి సమితి చైర్మన్‌ కె.ఎస్‌. ఆనందరావు అన్నారు. శనివారం నగర మేయర్‌ గద్వాల విజయలక్ష్మిని కలిసి ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తామని, ప్రభుత్వం ద్వారా కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించడంతో పాటు జై గణేష్‌ భక్తి సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత మట్టి గణపతులకు జీహెచ్‌ఎంసీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



గుల్‌మొహర్‌పార్కు కాలనీలో..





మియాపూర్‌లో: చిన్ని కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు



నాగార్జున ఉన్నత పాఠశాలలో .. చిన్నారుల సందడి



రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఉట్టికొడుతున్న విద్యార్థులు

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం అఖిల భారత యాదవ సంఘం భవనంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు అప్పాల కృష్ణయాదవ్‌ ఆధ్వర్యంలో కృష్ణుడికి అర్చనలు, అభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌ భరత్‌కుమార్‌, ప్రిన్సిపల్‌ సుందరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

–రాయదుర్గం



ఖాజాగూడలోని వేణుగోపాలస్వామి ఆలయంలో నృత్య ప్రదర్శన



ఖాజాగూడలోని స్పర్శ్‌ హస్పిస్‌ ఆస్పత్రిలో కర్నాటక సంగీతం ఆలపిస్తున్న కళాకారులు మధుమతి, కేఎల్‌ మూర్తి

ఎన్‌ఎస్‌యూఐ నూతన కార్యవర్గం

రాయదుర్గం: హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం 2025–26 విద్యాసంవత్సరం పనిచేస్తుంది. ఎన్‌ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వై వెంకటస్వామి ఆదేశాల మేరకు నూతన అధ్యక్షుడిగా మరియ రానియా జోసెఫ్‌ ఉపాధ్యక్షులుగా భీమ్‌ మౌర్య, జాషువా థామస్‌, ప్రధాన కార్యదర్శులుగా ప్రణవ్‌ ఆడి, ఎస్‌.ప్రణవ్‌ ,కార్యదర్శులుగా సుహాని లెంక, అఫన్‌అర్షద్‌, నితిన్‌రాథోడ్‌, సిద్దార్థ్‌, శ్యామూల్‌ కాంబోతులను నియమించారు.వారిని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర, హెచ్‌సీయూ సీనియర్‌ నాయకులు అభినందించారు.

వరదనీటి సమస్యను పరిష్కరిస్తాం



ఆల్విన్‌కాలనీ: భారీ వర్షాలతో ఆల్విన్‌కాలనీ డివిజన్‌ ఉషాముళ్లపూడి ప్రధాన రోడ్డులోని ఎల్లమ్మ చెరువు పెట్రోల్‌బంక్‌ వద్ద మ్యాన్‌హోల్స్‌ పొంగి రోడ్డు మీద ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ సమస్యను శనివారం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి అధికారులకు తెలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లమ్మ చెరువు పక్క నుంచి పదహారు ఫీట్ల డ్రైన్‌ పైపులైన్‌ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైన్‌ పైపులైన్‌ డ్యామేజ్‌ అయ్యి సమస్య ఏర్పడుతున్నదని తెలిపారు. మరమ్మతు పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో దాతి రమేష్‌, ఎం. శ్రీనివాస్‌, వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ రవికుమార్‌, సూపర్‌వైజర్‌ శివ, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.

గుంతలు.. ఇక్కట్లు

- గుంతల రోడ్లతో రాకపోకలకు అంతరాయం
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు



ప్రమాదానికి గురైన కారును క్రేన్‌ సహాయంతో తొలగిస్తున్న దృశ్యం



బాచుపల్లి -మల్లంపేట్‌ రోడ్డులో పల్టీ కొట్టిన వాహనం

నిజాంపేట్‌: నిజాంపేట్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ఓ వైపు వర్షాకాలం ..భారీ వర్షాలకు రోడ్లు గుంతలుపడుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేదు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నా ఆ దిశగా పనులు జరగడం లేదు. ముఖ్యంగా బాచుపల్లి ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. బాచుపల్లి ప్రధాన రోడ్డులో ఓవైపు ఫ్లైఓవర్‌ పనులు కొనసాగుతుండగా, మరోవైపు గుంతలు పడ్డ రోడ్డుతో వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. బాచుపల్లి చౌరస్తా దాటాలంటే సుమారు అరగంట సమయం పడుతుందంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు. ప్రగతినగర్‌లో భారీ వర్షం పడిదంటే చాలు రోడ్లపై ఎక్కడికక్కడే వరద నీరు చేరి తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

గతుకుల రోడ్లతో ట్రాఫిక్‌ జామ్‌...

రోడ్లపై ఏర్పడిన గుంతలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోవడంతో గుంతలు పెద్దవి అవుతున్నాయి. ఇక్కడ వాహనాల వేగం తగ్గడంతో ట్రాఫిక్‌ సమస్య తీవ్ర మవుతుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం బాచుపల్లి, నిజాంపేట్‌, ప్రగతి నగర్‌ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ జామ్‌ ఏర్పడుంది.

నత్తనడకన ఫ్లైఓవర్‌ పనులు...

బాచుపల్లి ఫ్లైఓవర్‌ పనులు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైనా ఇప్పటివరకు పూర్తి కాలేదు. మియాపూర్‌ నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వెళ్లే రోడ్డులో బాచుపల్లి సర్కిల్‌ వద్ద ట్రాఫిక్‌ సమస్యకు చెక్‌ పెట్టేందుకు గత ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల నిధులతో పనులు ప్రారంభించింది. సుమారు 1.5 కిలోమీటరు దూరం నిర్మిస్తున్న ఫ్లైఓవర్‌ పూర్తయితే సమస్య పరిష్కారం అవుతుంది.

తరచూ ప్రమాదాలు..

గుంతల రోడ్లతో తరచు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా బాచుపల్లి ప్రధాన రోడ్డులో గత నెలలో కురిసిన వర్షాలకు రాత్రిపూట రెండు వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. బుధవారం బాచుపల్లి–మల్లంపేట్‌ రోడ్డులో మరో వాహనం పల్టీ కొట్టింది.

ట్రాఫిక్‌ పోలీసులకు సవాలే..

ట్రాఫిక్‌ సమస్యను పరిష్కరించేందుకు రోజూ ట్రాఫిక్‌ పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయిన పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా మియాపూర్‌ ట్రాఫిక్‌ ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్‌ ఆధ్వర్యంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సిబ్బందితో కృషి చేస్తున్నారు. ఇతర విభాగాల అధికారులు సైతం ఈ సమస్యపై దృష్టి పెడితే బాగుంటుందని స్థానికులు వాపోతున్నారు.

రోడ్డుపై మట్టి తొలగింపు



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని నిజాంపేట్‌ రోడ్డు కిందికుంట చెరువు వద్ద భారీ వర్షాలకు రోడ్డుపైకి మట్టి కొట్టుకువచ్చింది. మట్టిని డిజాస్టర్‌ మేనేజ్‌మెంట్‌ సంస్థ, ఇంజనీరింగ్‌ విభాగం అధికారులు శనివారం తొలగించారు. పనులను శనివారం కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు పరిశీలించి మాట్లాడారు. కాలనీలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ మహాదవ్‌, డిజాస్టర్‌ మేనేజ్‌మెంట్‌ సూపర్‌వైజర్‌ గురు, పృథ్వీరాజ్‌, వాటర్‌వర్క్స్‌ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు ఇబ్బందులు కలిగించొద్దు



4వ ఫేజ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌ శ్రీనివాసరావు, అధికారులు

కూకట్‌పల్లి: జీవనోపాధి కోసం ఫుట్‌పాత్‌పై చిన్న చిన్న వాపారాలు చేసే పేదలకు ఇబ్బందులు కలిగించొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కార్పొరేటర్‌ మందడి శ్రీనివాసరావుతో డివిజన్‌లోని 4వ ఫేజులో పర్యటించారు. నాన్‌వెజ్‌ మార్కెట్‌ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్‌ పాలనలో ఫుట్‌పాత్‌ మీద వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తును, నిరుపేదలను ఇబ్బంది పెట్టిన పాపాన పోలేదన్నారు. కానీ నేటి ప్రభుత్వం ఎవరినీ బతకనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బాలు తొగించటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో వారి జోలికి వెళ్లవద్దని అధికారులకు సూచించారు. అనంతరం కార్పొరేటర్‌ మందడి శ్రీనివాసరావు 7వ ఫేజులో ఉన్న ధోబీ ఘాట్‌ వద్ద నిర్మాణంలో ఉన్న భవనానికి అడ్డుగా ఉన్న విద్యుత్‌ తీగలను మళ్లించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్‌ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్‌, భవాని, భారతి, రమాదేవి, లత, హౌసింగ్‌ బోర్డు అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.